



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 08, ఫిబ్రవరి 2026






# కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే



- ఎంపీ వద్దిరాజు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా
- కొత్తగూడెంలో ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)**-కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎంపీ వద్దిరాజు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా, మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ సీతామహాలక్ష్మీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి.

2 లో..

## మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించండి
- మధిర మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2 లో..





**మధిర, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి, విద్యార్థి, యువత, మహిళ ఇలా అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచనలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి, అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్న విషయాన్ని పట్టణ ఓటర్లు గుర్తించి మధిర మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



శనివారం సాయంత్రం మధిర మున్సిపాలిటీలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సభలో ప్రసంగించారు. మహిళలను మహాలక్ష్మి లుగా చూడాలన్న ఆలోచనతో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అధికారంలోకి రాగానే ప్రారంభించామని తెలిపారు. సంవత్సరానికి 20,000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేస్తామని ప్రకటిస్తే అంతా నవ్వారు కానీ మేం ఇప్పటికే 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించామని అసాధ్యం అనుకున్నది సుసాధ్యం చేసి చూపించామని తెలిపారు. పట్టణాల్లోని మహిళా సంఘాలకు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించి పరిశ్రమలు పెట్టించి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని పేద, బలహీన వర్గాల కోసం ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచన చేస్తుంది ఎన్నికల ముందు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంలో అనేకమంది నీడ కోసం ఇల్లు కావాలని అడిగారు అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం ఒక్కో ఇంటిని 5 లక్షలతో నిర్మిస్తున్నాం ఎందుకు గాను 22,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, చేర్పులు మార్పులు చేయలేదు కానీ మేము అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉంటే 1.02 లక్షల కుటుంబాలకు సకాలంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అయినా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం మహిళల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చార్జీల డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. కుటుంబాలకు డబ్బు ఆదా అయితే వారు కుటుంబ సభ్యుల విద్య, ఆరోగ్యం, ఆహారం కోసం ఖర్చు చేసుకునే అవకాశం ఉంటుందని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం బాగాలేక ఆపద వచ్చి పడితే పది లక్షల వరకు రాజు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. మరో 50 సంవత్సరాల వరకు గుర్తుపెట్టుకునేలా మధిర మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాదని, కాంగ్రెస్ పక్షాన బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటు తెలుగుదేశం మద్దతు స్వతంత్రులుగా నిలిచిన అభ్యర్థులను గెలిపించి పంపండని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అమెరికా హైదరాబాద్ నగరాల్లో ఎలాంటి రక్షణ, వైద్య, విద్య సదుపాయాలు ఉన్నాయో ఆ తరహా సదుపాయాలు మధిరలో కల్పించడమే నా లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ పై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే





శనివారం కార్పొరేషన్ పరిధిలో డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.- 29వ డివిజన్ గొల్లగూడెంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షుడు,ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర నాయకులతో కలిసి కొత్తగూడెం 29వ డివిజన్ గొల్లగూడెంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన రవిచంద్ర,కాంతారావులకు డివిజన్ అభ్యర్థి మల్హోత్రా సాగర్ డప్పుచప్పుళ్లు, టపాకాయలు కాల్చుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు గజమాల వేయబోగా,ఆయన దానిని సాగర్ మెడలో వేసి అభినందించారు.- 54వ డివిజన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర నాయకులతో కలిసి కొత్తగూడెం 54వ డివిజన్ సవాయ్ బస్తీలో ప్రచారం నిర్వహించారు. -16వ డివిజన్ రామవరంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులతో కలిసి శనివారం సాయంత్రం కొత్తగూడెం 16వ డివిజన్ రామవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మహిళలు,యువత గులాబీ జెండాలు చేబూని పెద్ద సంఖ్యలో పాల్గొని "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","కారు గుర్తుకే మన ఓటు"అంటూ నినదించారు. ఈ సందర్భంగా రామవరంలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ పార్కులో ఆయన విగ్రహానికి ఎంపీ రవిచంద్ర పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. -17వ డివిజన్



నాగయ్య గడ్డలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం సాయంత్రం కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ నాగయ్య గడ్డలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ మోరె భాస్కర్ సతీమణి పార్వతి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి పార్వతికి, బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వందలాది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందించిన డిప్యుటీ సీఈఓ చంద్రశేఖర్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని గుండెపుడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ పనిముట్లను అందచేసారు. శనివారం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన చంద్రశేఖర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు పారలు,గడ్డ పారలు,గంపలను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అజయ్,ఎంపీడీఓ కార్యాలయ సూపర్నెడెంట్ రవి, ఎంపీఓ తులసిరామ్, ఏపిఓ రామారావు,గ్రామ సర్పంచ్ భూక్యా అరుణ, ఉపసర్పంచ్ బాధావత్ నరేష్, పంచాయతి కార్యదర్శి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో ఇల్లు దగ్ధం

**- సందర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )-స్థానిక 17వ వార్డులో శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో లక్ష్మీరాజ్యం రిటైర్డ్ ఏఎస్ఐ ఇల్లు దగ్ధమైంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. అనంతరం శాసనసభ్యులు కోరం కనకయ్య శ్రీసందర్శించి బాధితులను ఓదార్చారు. ఎమ్మెల్యేతో 17 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెండ్యాల రాజు కూడా ఉన్నారు.

## లంచం డిమాండ్ చేసిన కేసులో డివిజన్ మేనేజర్ ను అరెస్ట్ చేసిన ఏ.సి. బి

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, కొత్తగూడెం డివిజన్ కి చెందిన జామాయిల్ తోటల హార్వెస్టింగ్ పనులకు సంబంధించి లంచం డిమాండ్ చేసిన కేసులో అవినీతి నిరోధక శాఖ అధికారులు కీలక అరెస్టులు చేశారు. ఫిర్యాదుదారునికి లభించిన టెండరు సంబంధించి, యూనిట్ నెం. 8 నుండి 15 వరకు మొత్తం 32,000 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనులకు గాను, ఒక్క టన్నుకు రూ.90 చొప్పున మొత్తం రూ.28,80,000/- లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు నమోదయ్యాయి. అందులో భాగంగా, పెనగడప గ్రామం శివార్లలోని 9వ యూనిట్ కు సంబంధించిన 3,900 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనుల భవిష్యత్తు బిల్లుల ఆమోదం కోసం, టన్నుకు రూ.90/- చొప్పున మొత్తం రూ.3,51,000/- లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న సమయంలో, ప్లాంట్ మేనేజర్ రాజేందర్ అతనికి సహకరించిన గోపాలకృష్ణ (సీతాయిగూడెం నివాసి)లను ఏ.సి.బి అధికారులు 03-01-2026 నాడు రెడ్ హ్యాండెడ్ గా అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన డివిజనల్ మేనేజర్ తాటి శ్రీ శ్రావణి అప్పటినుంచి పరారీలో ఉండగా, నమ్మదగిన సమాచారం మేరకు విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ వద్ద వుండగా ఆమెను పట్టుకొని, ఈరోజు అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు



# ఆత్మీయ పలకరింపులతో ఆదిలక్ష్మి ప్రచారం

**-పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**-16వ వర్డులో ప్రజల విశేష స్పందనతో కదిలిన ప్రచారం**







**అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్ న్యూస్)** –అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దండా బత్తుల ఆదిలక్ష్మి,స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కలిసి విస్తృత ప్రచారం చేసారు.వార్డులోని మహిళలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని దండా భక్తుల ఆదిలక్ష్మికి పూల వర్షంతో ఘన స్వాగతం పలికే ఆమె వెంటే అడుగులు వేశారు. 30 ఏళ్లుగా దండ బత్తుల నరేష్ కుటుంబం తమ వార్డుకి, తమ ప్రజలకి సేవ చేస్తూనే ఉన్నారని ఆ కుటుంబానికి ప్రజలు ఎప్పుడూ తోడుగాని నిలబడతారని ప్రజలు స్వచ్ఛందంగా చెప్తుంటే స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఎంతో సంతోషించారు. 16 వార్డులోనే ఎక్కువ శాతం మెయిన్ రోడ్డు పైన ఉండటంతో దుకాణదారులు, ప్రజలు తనతో కలిసి స్వచ్ఛందంగా తమను గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వార్డులో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఇంటి స్థలం లేక ఎన్నో సంవత్సరాల నుంచి అద్దెకుంటూ జీవనం గడుపుతున్న వారికి ప్రభుత్వంనికి పేదవారికి ఇల్లు కట్టించే విషయమే ఆలోచనలు చేస్తుందని దానిలో తప్పకుండా ఇల్లు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చుకుంటూ తన ప్రచారాన్ని జోరుగా సాగించారు. ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు వార్డ్లో జరుగుతూనే ఉన్నాయని ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ**

ఇందిరమ్మ ఇల్లు, రోడ్లు, డ్రైనేజీలు, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను విస్తృత స్థాయిలో దండా బత్తుల ఆదిలక్ష్మి ద్వారా 16 వ వార్డు ప్రజలకు మంచి చేయటానికి ఎప్పుడు సిద్ధంగా ఉన్నానని, దండా బత్తుల ఆదిలక్ష్మి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మొదటి గెలుపు 16వ వార్డు ప్రజల నుంచి రావాలని ఎమ్మెల్యే జారే ఆకాంక్షించారు.

**-దండ బత్తుల ఆదిలక్ష్మి మాట్లాడుతూ**

16 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దండా బత్తుల ఆదిలక్ష్మి తన వెన్నంటే నిలుస్తున్న అశేష ప్రజల వాహినీకి తాను ఎప్పుడు రుణపడి ఉన్నానని, ప్రజా సేవలు విజయంగా మూడు సార్లు వార్డు మెంబర్గా గెలిచానని అప్పటినుంచి ప్రజలే సంక్షేమమే తన ధ్యేయమని, 16 వార్డు ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందించడంలో తన ముందుంటానని, తనపై ఉన్న అభిమానంతో ప్రతి దుకాణదారుడు ప్రతి ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ ఆహ్లాదకర వాతావరణం ఏర్పరిచిన ప్రతి ఒక్కరికి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర సత్యవతి ముమ్మర ప్రచారం



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అజ్మీర సత్యవతి తన భర్త ఆర్మీరవితో కలిసి వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యావంతురాలైన సత్యవతి ప్రజాసేవ చేయాలన్న దృక్పథంతో ఎన్నికల బరిలో నిలిచారు. వార్డు ప్రజలు తనను ఆశీర్వదిస్తే అభివృద్ధి నే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తానని అన్నారు. పీజీ వరకు చదువుకున్న తాను ప్రజా సమస్యలను పరిష్కరించాలన్న ఏకైక లక్ష్యంతో ఈ ఎన్నికల బరిలో ఉన్నానని అన్నారు. 11వ వార్డులో నెలకొన్న సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తారని అన్నారు. కెసిఆర్ పాలనలో ఇల్లందు పట్టణం అభివృద్ధి పదంలో నిలిచిందని, మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. సత్యవతి భర్త రవిని ఇల్లందు పట్టణంలో ఆర్మీ రవిగా పిలుస్తారు. దేశ రక్షణ కోసం తన విద్యుక్త ధర్మంలో కాశ్మీర్ తీవ్రవాదుల తుపాకీ బుల్లెట్ లకు గురై అటు తర్వాత రిటైర్మెంట్ తీసుకున్నారు. అనంతరం పట్టణంలో నివసిస్తు అందరికీ సుపరిచితుడు కావడం మూలంగా ఎక్కడకు వెళ్లిన వారికి ప్రజలు బ్రహ్మ పడుతున్నారు.

## ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతా

**-గతంలో చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నా గెలుపుకు మార్గాలు**

**-17వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి "మోరె రూప"**



కొత్తగూడెం, సూర్య(మేజర్‌న్యూస్)– గతంలో చేసిన సేవ కార్యక్రమాలు, వార్డులో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, 17వ డివిజన్ అభివృద్ధికి చేయాల్సిన ప్రణాళికను సిద్ధం చేసుకుని, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం తో ఇండిపెండెంట్ అభ్యర్థి గా "ఏసీ గుర్తు" పై పోటిచేస్తూ స్పష్టమైన మా వైఖరిని ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థిస్తున్నామని "మోరె రూప" తెలిపారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా "ఏసీ" గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను విజ్ఞప్తి చేశారు. తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ప్రజల ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. సమాజానికి అవసరమైన ప్రతి సందర్భంలో తాము ప్రజలకి అండగా ఉన్నామని, కరోనా మహమ్మారి దేశాన్ని కబలించినప్పుడు అలాంటి విపత్కర పరిస్థితిలో వెనకడుగు వేయకుండా లక్షలు వెచ్చించి వార్డు ప్రజలకు నిత్యవసరాలు అందించి ప్రజలకు అండగా ఉన్నామన్నారు. చేసిన ప్రతి పని ప్రజలకు తెలుసునని కొత్తగా వచ్చిన వారి మాయమాటలు ఇక్కడ చెల్లవని రూపా స్పష్టం చేశారు. ఇంటింటి ప్రచారంలో తనను ఆశీర్వదిస్తూన్న డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ "ఏసీ" గుర్తుపై పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కోరారు.



# గెలుపు బాటలో "దాట్ల సందీప్"

**- 17వ డివిజన్ లో "హస్తం జోరు"**

**-ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన**

**-విద్యావంతుడిగా అభివృద్ధి పై స్పష్టమైన ప్రణాళిక**

**-80 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ కుటుంబ నేపథ్యం**

**-ప్రజల ఆశీస్సులతో హస్తం అభ్యర్థి కి జన నీరాజనం**





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో 17 వ డివిజన్ సిపిఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి "దాట్ల సందీప్" కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండదండలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది గా "హస్తం గుర్తు" పై ప్రచారం నిర్వహిస్తున్న సందీప్ గెలుపు తథ్యమని ఆడపడుచులు ఆత్మీయంగా వారి దీవెనలు అందిస్తున్నారు. మాటలో స్పష్టత, సమస్యల పరిష్కరానికి కృషి చేయాలనే పట్టుదల, విద్యావంతుడు గా డివిజన్ అభివృద్ధికి ప్రణాళిక, ప్రజలకు అందాల్సిన కనీస అవసరాలైన, విద్యా, వైద్యం, రోడ్లు, పారిశుధ్యం, లైటింగ్, ఇందిరమ్మ ఇళ్ళు, పెన్షన్లు ఇలా ప్రతీ సమస్యను పరిష్కరించాలానే తాపత్రయం, గతపాలకుల నిర్లక్ష్యనికి వెనకబడిన మన ప్రాంతాన్నీ అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవాలనే తపన ఇవే కాక , సుదీర్ఘ కాలం పోరాటం చేసి జైలు జీవితం గడిపిన "దాట్ల" కుటుంబ నేపథ్యం ఇవన్నీ నేడు దాట్ల సందీప్ ను విజయ తీరాలకు చేర్చేందుకు సోపానలుగా మారుతున్నాయి.

**-ఆర్థికంగా, మానసికంగా కుంగినా వెనకడుగు వేయని ధీరత్వం:**

80 ఏళ్ళు గా పోరాటాలే ఊపిరిగా, పెదప్రజల అభ్యున్నతే వారి లక్ష్యంగా జైలు జీవితానికి కూడా ఆదరని, బెదరని దాట్ల కుటుంబంలో తాత దాట్ల చంద్రయ్య, తండ్రి దాట్ల నాగేశ్వరరావు, బాబాయ్ దాట్ల వెంకటేశ్వర్లు వేసిన బాటలో నడుస్తూ మూడోతరం శ్రవణ్ కుమార్, పృద్వి, ప్రస్తుతం పోటీచేస్తున్న దాట్ల సందీప్ కూడా అదే తెగువను ప్రదర్శిస్తూ ముందుకు అడుగులు వేస్తున్నారు. సుదీర్ఘ కమ్యూనిస్టు రాజకీయ నేపథ్యం కలిగిన వారి కుటుంబం నుండి గత ఎన్నికల్లో పోటీచేసి కొంత ఆర్థికంగా, మానసికంగా నష్ట పోయినప్పుడు, అండగా ఉండాల్సిన వారు మౌనం వహిస్తే...వెన్నుచూపక మొక్కవోని విశ్వాసంతో... ప్రజలపై నమ్మకంతో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో, పెదప్రజల అభ్యున్నతి, డివిజన్ అభివృద్ధి కి నాంది పలకాలనే ఉద్దేశంతో పోటీలో నిలిచానని దాట్ల సందీప్ తెలిపారు.దాట్ల సందీప్ గతంలో నాగయ్యగడ్డకు శాఖ సెక్రెటరీ గా 8సం"లకు పైగా పనిచేసి, అనంతరం ఏఐటీయూసీ లో సాధారణ కార్యకర్త స్థాయి నుండి కౌన్సెల్ మెంబార్ గా ఎదిగిన అనుభవజ్ఞుడు. ప్రత్యర్థుల కంటే ప్రచారంలో ముందుకు సాగుతున్న సందీప్ పోటీచేస్తున్న హాస్తం గుర్తుకు పై ఓటువేసి తనను భారీమేజారిటి తో గెలిపించాలని కోరుతూ.. ఆశీర్వాదించండి... అండగా ఉంటానని వాగ్ధానం చేస్తున్నారు.



# సంక్షేమ పథకాల డబ్బులన్నీ బిజెపి ప్రభుత్వానివే..

-డాక్టర్ విజయ్ చంద్రారెడ్డి
- ఇల్లందులో 10 మందిని గెలిపించండి
-రైలును తెస్తా.. అజ్మీర సీతారాం నాయక్



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్‌న్యూస్) -తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఉపయోగించే డబ్బంతా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినదేనని ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ విజయ్ చంద్రారెడ్డి అన్నారు. శనివారం బిజెపి ఎన్నికల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలోని నగరాలు, మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 16వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 16 వేల కోట్లను విడుదల చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులన్నీ తమవేనని చెప్పుకోవడం ఆస్యాస్పదమని అన్నారు. అదేవిధంగా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం 2 లక్షల ఇండ్లను మంజూరు చేసిందని, పాలకుల బంధువులకు కాంట్రాక్టులు అప్పజెప్పి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. సిపిఐ పార్టీ తమ సిద్ధాంతాలను గాలికి వదిలి ఒకచోట కాంగ్రెస్ తో, మరోచోట టిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టర్ల వద్ద నుండి 12 శాతం కమిషన్ తీసుకుంటున్నారని, ఇలాంటి కమిషన్ వ్యవస్థ రూపుమాపాలంటే భారతీయ జనతా పార్టీని గెలిపించాలని వారు కోరారు. మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ బిజెపి పార్టీకి చెందిన పదిమంది కౌన్సిలర్లను గెలిపిస్తే తాము ఢిల్లీకి వెళ్లి ఇల్లందుకు ప్యాసింజర్ రైలును మంజూరు చేయిస్తామని, నీటి బిల్లును రూ 150 ల నుండి వంద రూపాయలకు తగ్గిస్తామని, మున్సిపాలిటీలో ఇండ్ల పన్నులను పెరగకుండా చూస్తామని,జెనరిక్ మందుల షాపును ఏర్పాటు చేస్తామని, ఎయిర్ పోర్ట్, కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు బాలగాని గోపికృష్ణ, కొల్లి సంజీవరెడ్డి, దోమల మహేష్, మిరియాల వెంకన్న, మాధవ్, బిఎంఎస్ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు నాయని సైదులు, హంటర్ సతీష్, తోపాటు 17 మంది బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా..

- మీ ఇంటి ఆడబిడ్డగా దీవించండి..
-ప్రచారంలో దూసుకుపోతున్న సంకుల స్వరూపరాణి యాదవ్
-స్వరూపరాణిపై ఈగ వాలినా సహించేది లేదు
-బిఆర్ఎస్ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ హెచ్చరిక





అశ్వారావుపేట ఆర్ సి సూర్య (మేజన్ న్యూస్)- మున్సిపల్ ఎన్నికల వేళ అశ్వారావుపేట 13వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. బిఆర్ఎస్ అభ్యర్థిని సంకుల స్వరూపరాణి యాదవ్ తన వార్డు పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్ల మనసు గెలుచుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె చేసిన ప్రసంగం వార్డు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

**-ప్రశ్నించే హక్కు మీకే..**
**ఐదేళ్లు మీకు సేవకురాలిగా ఉంటా**

ప్రచారంలో భాగంగా స్వరూపరాణి మాట్లాడుతూ “వయసులో నేను అందరికంటే చిన్నదాన్ని కావచ్చు, కానీ మీ అందరికీ సేవ చేయాలనే పట్టుదల నాలో పుష్కలంగా ఉంది. నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, ఐదేళ్ల పాటు మీకు బానిసలా, మీ ఇంటి మనిషిలా కష్టపడతాను. వేరే వాళ్లను గెలిపిస్తే రేపు మీరు వారిని ప్రశ్నించలేకపోవచ్చు, కానీ మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను గెలిపిస్తే..నేను పని చేయకపోయినా, కనిపించకపోయినా నా ఇంటికి వచ్చి నన్ను నిలదీసే హక్కు మీకు ఉంటుంది. ఆ చొరవను, ఆ నమ్మకాన్ని నేను మీకు ఇస్తున్నాను” అని ఆమె ఉద్వేగంగా పేర్కొన్నారు.

**-అభివృద్ధి కోసం అడుగు.. కులమతాలకు అతీతంగా ఆశీర్వదించండి**

తాను కేవలం ఒక సామాజిక వర్గానికి పరిమితం కాకుండా, వార్డులోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. “రాజకీయాల్లో వెనుకబడిన వర్గాల గొంతుక వినిపించాలనే ఉద్దేశంతోనే నేను ముందుకు వచ్చాను. పార్టీ ఏదైనా, కులం ఏదైనా మన వార్డు బాగుండాలన్నదే నా ఆశయం. ఓటు వేసేటప్పుడు ఆలోచించండి.. అమ్ముడుపోయే వ్యక్తి కావాలా? లేక మీ కష్టసుఖాల్లో తోడుండే ఆడబిడ్డ కావాలా? అని నిర్ణయించుకోండి. వచ్చే ఎన్నికల్లో 3వ నంబర్ కారు గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను” అని విజ్ఞప్తి చేశారు.

**-అభ్యర్థికి అండగా ఉంటాం..**
**బెదిరింపులకు దిగితే ఖబడ్దార్!**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ ప్రత్యర్థులకు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అశ్వారావుపేటలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, తమ పార్టీ అభ్యర్థి స్వరూపరాణిపై ఈగ వాలినా సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే, హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుండి అశ్వారావుపేటలోని గుర్రాల చెరువు వరకు బిఆర్ఎస్ శ్రేణుల కాన్వాయ్ దిగుతుందని ఆయన హెచ్చరించారు.

**-కెటిఆర్ భరోసా.. గెలుపే లక్ష్యం**

స్వరూపరాణి ఒంటరి కాదని, ఉద్యమాల నుండి పుట్టిన బిఆర్ఎస్ పార్టీ ఆమెకు అండగా ఉంటుందని వెంకటరమణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి అగ్రనేతల నాయకత్వంలో, అలాగే మెచ్చా నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో తామంతా కట్టుబడి పనిచేస్తున్నామని చెప్పారు. స్వయంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేసి స్వరూపరాణికి ధైర్యం చెప్పారని, పార్టీ పూర్తి స్థాయిలో ఆమె వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అశ్వారావుపేట అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.



## సీపీఐ అభ్యర్థి “పోలుమూరి ధనలక్ష్మి” ను గెలిపించండి.

-మాజీ ఎంపీటీసీ దుర్గరాశి వెంకన్న
-24వ డివిజన్‌లో సీపీఐ ఇంటింటి ప్రచారం



కొత్తగూడెం, సూర్య(మేజర్‌న్యూస్) -కొత్తగూడెం కార్పొరేషన్, 24వ డివిజన్‌లో సీపీఐ అద్వర్యంలో తెలుగుదేశం, సీపీఐ పార్టీల మద్దతుతో కార్పొరేటర్ అభ్యర్థి పోలుమూరి ధనలక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 24వ డివిజన్‌కు ఇన్‌చార్జ్‌గా ఉన్న మాజీ ఎంపీటీసీ దుర్గరాశి వెంకన్న, నాయకులు గట్టయ్య మద్దతుతో ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ అభ్యర్థి పోలుమూరి ధనలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మహిళలు, యువత, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, కంకి--కొడవలి గుర్తుకే మన ఓటు అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలుమూరి ధనలక్ష్మి మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ 24 వ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే సీపీఐ పార్టీ అభ్యర్థి ఐన తనను గెలిపించాలని, అవకాశం ఇస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేసారు.సీపీఐ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థుల కంటే ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అడ్డగోలు మాటలు చోప్పం... అభివృద్ధి చేసి చూపిస్తాం..

-కమిట్మెంట్ తో పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థిని
-మచ్చ లేని కుటుంబం, అభివృద్ధే మా సంకల్పం
-16వ డివిజన్ అభ్యర్థి “శాంతదేవి”





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-ప్రజలకు సేవ చేయటానికి ఒక్క అవకాశం ఇవ్వండి ఆదరించండి. అభివృద్ధిని మీ ముందుంచుతానని, అడ్డగోలు మాటలు చోప్పకుండా అభివృద్ధి మాత్రమే చేసి చూపిస్తాననే నినాదంతో కొత్తగూడెం కార్పొరేషన్ 16 డివిజన్ అభ్యర్థి శాంతదేవి ప్రచారం కొనసాగిస్తున్నారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, డివిజన్ అభివృద్ధికి తాను అమలు చేయబోయే విధి విధానాలును ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ప్రత్యర్థుల కంటే ముందంజలో ఉన్నారు. ఈ సందర్భంగా శాంతదేవి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పెద్దల సహకారం, జిల్లా మంత్రుల అండదండలు, డివిజన్ ప్రజల ఆశీస్సులతో విజయం దిశగా ముందుకు వెళ్తున్నామని శాంత కుమారి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పోరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 16వ డివిజన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలైన ప్రతి మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్ ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, రూ.10లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని, సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివిజన్ ప్రజలకు తమ కుటుంబం సుపరిచితమేనేని, దైవ మార్గమైన, సేవా మార్గమైనా తాము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. నేరుగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ చేస్తున్నానన్నారు. ఈ నెల 11న జ రిగే కార్పోరేషన్ ఎన్నికల్లో “హస్తం గుర్తు”పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బేబీమూన్‌లో సాంప్రదాయ సేంద్రీయ వ్యవసాయ ప్రదర్శన








**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

నేటి యాంత్రిక జీవనంలో మరుగున పడిపోతున్న ప్రాచీన ఆరోగ్యకరమైన జీవన విధానాలను, వ్యవసాయ పద్ధతులను నేటి తరానికి పరిచయం చేసే ఉద్దేశంతో ఖమ్మంలోని బేబీమూన్ హైస్కూల్ లో శనివారం అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంప్రదాయ సేంద్రీయ వ్యవసాయ విధానం అనే అంశంపై విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.?ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్లు కేసా వీరన్న, కేసా సుగుణ రిబ్బన్ కట్ చేసి ఈ ప్రదర్శను ప్రారంభించారు.

**కళ్ళకు కట్టినట్లు నమూనా గ్రామం**

పాఠశాల ఆవరణలో 3వ, 4వ, 5వ తరగతి విద్యార్థులు ఒక అద్భుతమైన మోడల్ విలే జ్ను నిర్మించారు. ఈ ప్రద˘ర్శనలో భాగంగా సాగు వ్యవసాయం చేసేందుకు భూమిని సిద్ధం చేయడం, పంటలకు అవసరమైన నీటి పారుదల పద్ధతులను విద్యా ర్థులకు వివరించారు. వరి నుండి బియ్యం వరకు, గోధుమ నుండి పిండి వరకు జరిగే ప్రక్రియలను నమూనాల ద్వారా విద్యార్థులకు చక్కగా ప్రదర్శిస్తూ వివరించారు.గ్రామీణ జీవనంపై రోలు-రోకలితో ధాన్యం దంచడం, విసుర్రాయి వాడకం, గిత్తల బండి, ట్రాక్టర్ నమూనాలు మరియు సాంప్రదాయ ఆటలైన అష్టా-చమ్మా వంటి వాటిని ప్రదర్శించి పాత రోజులను గుర్తుకు తెచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసా వీరన్న, కేసా సుగుణ హాజర య్యారు. ప్రత్యేక అతిథు లుగా పాఠశాల డైరెక్టర్లు కేసా భాస్కర్, కేసా కల్యాణి పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ, ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యకరమైన ఆహారం మరియు సాగు పద్ధతులపై చిన్నారులకు అవగాహన కల్పించడం అభినందనీయమని కొనియాడారు.ఈ ప్రదర్శనను వీక్షించడానికి ఖమ్మం పట్టణ ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తమ నమూనాల గురించి వివరిస్తుంటే సందర్శకులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులతో కలిసి సందర్శకులుగా పాల్గొని ఉత్సాహపరిచారు.? ?పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ముఖ్యంగా ప్రైమరీ స్కూల్ విభాగం టీం స్వరూప, రమాదేవి, రజిత, సునిత సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం భావి తరాలకు మన మూలాలను గుర్తు చేసేలా విజయవంతంగా ముగిసింది.

# పుచ్చకాయల స్పందనకు ఏంబిఏలో గోల్డ్ మెడల్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

జేఎన్‌టీయూహెచ్ హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన పుచ్చకాయల స్పందన ఎంబీఏ గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ అవార్డును అరబిందో ఫార్మా లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ మెట్టు మదన్ రెడ్డి,జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ డా. కిషన్ కుమార్ రెడ్డి ప్రదానం చేశారు. ఖమ్మం యువతి ఎంబీఏ గోల్డ్ మెడల్ సాధన కుటుంబం, ఉద్యోగం, మాతృత్వం మధ్య అద్భుత విజయం ఖమ్మం జిల్లాకు చెందిన పుచ్చకాయల స్పందన (తల్లిదండ్రులు: పుచ్చకా యల ప్రభాకర్ , విజయలక్ష్మి) జేఎన్‌టీయూహెచ్ హైదరాబాద్‌లో ఎంబీఏ గోల్డ్ మెడల్ సాధించి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.స్పందన ప్రముఖ ఐటీ సంస్థ క్యాప్‌జెమినీ లో డెలివరీ మేనేజర్ గా పనిచేస్తూనే, వివాహానంతరం ఉన్నత విద్యను కొనసాగించాలని సంకల్పించారు. ఆమె వివాహం ప్రముఖ విద్యావేత్త, బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ సంస్థ సీఈఓ కాకాని వీర బ్రహ్మం కుటుంబంలో జరిగింది.ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ వ్యాపార బాధ్యతలు నిర్వహించడమే కాకుండా, గర్భధారణ కాలం,బ్రెస్ట్ ఫీడింగ్ దశ, పసిబిడ్డల సంరక్షణ వంటి మాతృత్వ బాధ్యతల మధ్య కూడా స్పందన తన చదువును ఆపలేదు. ఇద్దరు పిల్లల తల్లిగా, కోడలిగా, ఉద్యోగిగా అన్ని బాధ్యతలను సమన్వయం చేస్తూ ఆమె జేఎన్‌టీయూహెచ్ లో ఎంబీఏ చదివి, కాలేజీ టాపర్‌గా నిలిచి విశ్వవిద్యాలయ గోల్డ్ మెడల్ అందుకోవడం విశేషం.ఈ విజయ ప్రయాణంలో ఆమె తల్లిదండ్రులు పుచ్చకాయల ప్రభాకర్ విజయలక్ష్మి, మామ ప్రముఖ విద్యావేత్త కాకాని వీర బ్రహ్మం , ముఖ్యంగా అత్త గారు కాకాని పద్మజ ప్రోత్సాహం, మద్దతు, ఆప్యాయత ఎంతో కీలకంగా నిలిచాయి. కుటుంబ సభ్యుల అండదండలతోనే స్పందన ఈ స్థాయికి చేరుకున్నారు.ఆమె పట్టుదల, సమయపాలన, కృషి కుటుంబ సహకారం ఈ విజయానికి మూలం. మహిళలు వివాహానంతరం కూడా విద్య, ఉద్యోగం, కుటుంబాన్ని సమన్వయం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని స్పందన విజయగాథ స్ఫూర్తిదాయకం.ఈ సందర్భంగా ఖమ్మం ప్రజలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయండి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 10, 11 తేదీలలో జిల్లా వ్యాప్తంగా జరగబోయే టాలెంట్ టెస్ట్ ని విజయవంతం చేయాలని సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలో కల్లూరు మండల కార్యదర్శి భానుతో కలిసి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనాలని ప్రచారం నిర్వహించారు.



# మా ప్రాణాలకు విలువ లేదా...

**- మేము చేసిన తప్పేమిటి సారూ...**

**-తహశీల్దార్ వద్ద గోడు వెలుబుచ్చిన బాధిత రైతులు**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు,పశువుల ప్రాణాలకు విలువ లేకుండా పోతుందని...బాధిత రైతులు అధికారుల ఎదుట వాపో యారు.నేలకొండపల్లి మండలంలోని అప్పలనరసింహాపురం లో స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన పరిసర ప్రాంతాలలో ఉన్న వివిధ పంటలు దెబ్బతింటున్నాయని... బాధిత రైతులు ఇటీవల గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి నివేదికను అందించాలని జిల్లా కలెక్టర్ స్థానిక తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ను ఆదేశిచాంచారు.ఈ మేరకు శనివారం క్షేత్ర స్థాయిలో మిర్చి తోటలను పరిశీలించారు.రైతుల నుంచి సమస్యను అడిగి తెలుసుకునానరు.ఈ సందర్భంగా రైతులు వారి గోడును వినిపించారు. ఫ్యాక్టరీ వలన వచ్చే పొగ, దుమ్ము,కాలుష్యం వలన పంటలు దెబ్బతింటున్నాయని భూసారం తగ్గి పంటలు దిగుబడి తగ్గుతుందని వాపోయారు.పరిష్కార ప్రాంతాలలో మంచినీటి కుంటలు అంతా రంగు మారిన నీటిని తాగిన పశువులు ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పశువులు,ప్రజలు ప్రాణాలకు విలువ లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.మేము ఏ తప్పు చేశాం సార్...మాకు ఎందుకు ఇంత నష్టం... మీరే ఆదుకోవాలని బాధ్యత రైతులు కోరారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,జిపిఓ షేక్ జాన్ మియా,బాధిత రైతులు పాల్గొన్నారు.

# మేచర్లది ఒంటరి పోరాటం

**-ఎన్ని ప్రలోభాలు పెట్టిన పోరు ఆగేదే లేదు**

**-ప్రజలు అన్నీ గమనిస్తున్నారు**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 7 :**

మునిసిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ లో నివాసం ఉంటున్న విద్యావంతుడు యువకుడు అయినటువంటి మేచర్ల నాగరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా రోజు రోజుకు ప్రచారంలో దూసుకుపోతున్నారు అందరికి అండ బలం ధన బలము ఉన్నా రాజు తన దైన శైలిలో ఓటరిగానే పోరాటం చేస్తున్నాడు ఎంత మంది రాజకీయ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు నాపై మోపిన ఓటర్లు మాత్రం నా వెంటే ఉన్నారని చెప్పడంలో తప్పు లేదుఅనంతరం రాజు మాట్లాడుతూ 4వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గా నా ఎన్నికల గుర్తు ఏ సీ ఈ గుర్తు పై తమ పవిత్రమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశ అది కాక ప్రజలు అన్ని గమనిస్తున్నారు ప్రజా ఆదరణే నాకు మనో ధైర్యం రోజు రోజుకు ఎన్నికలు దగ్గర కావడంతో ఓటర్లలో జోష్ నింపుతున్నారు చివరికి ఈ 4వ వార్డులో విజయం ఎవరిని వరుస్తుందో వేసి చూడాల్సిందే...

# పట్ట పగలు బంగారు షాపులో చోరీ

## – సుమారు రూ. 5 లక్షల బంగారపు ఉంగరాలు అపహరణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పట్టపగలు బంగారు షాపు చోరీకి గురైన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం వియం గ్రామంలో కొత్తగూడెం రోడ్డులోని గల ఆచారి జువెలరీ షాప్ లో శనివారం గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి సుమారు రూ. 5 లక్షల విలువ కలిగిన బంగారాన్ని చోరీ చేసి అక్కడ నుండి పరారయ్యాడని షాపు యజమాని బోయపల్లి కృష్ణమాచారి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమయంలో జువెలరీ షాపులో యజమానులు లోపల భోజనం చేస్తుండగా అది గమనించిన దుండగుడు బంగారం ఉంగరాల ట్రే ను సంచిలో పెట్టుకుని షాపు యజమానురాలను పిలిచి బంగారం కొనుగోలు చేసేందుకు వచ్చినట్లు మాట్లాడి మరల వస్తానని బయటికి వెళ్లిపోయాడని ఆమె షో కేసు లో ని బంగారం ఉంగరాల ట్రే లేదని గమనించి బయటికి వచ్చే లోపే దుండగుడు అక్కడనుండి పరారయ్యాడని ఆవేదన చెందారు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ ఘటనపై వియం బంజర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై కే వెంకటేష్ విచారణ చేపట్టారు.

# మోటే వల్లయ్య మృతిపై దిగ్భ్రాంతి

## దహన సంస్కరణకు 10,000 ఆర్థిక సాయం ....తోట

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





ఖమ్మం వెంకటేశ్వరనగర్ ప్రాంత స్థిర నివాసితుడు మోటె వల్లయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ శనివారం ఉదయం ఇంటి వద్ద పరమపదించారు. సమాచారం అందిన వెంటనే జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు తోట రామారావులి వారి ఇంటికి వెళ్లి వల్లయ్య కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.తదనంతరం కుటుంబ సభ్యులకు దహన సంస్కరణ నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి తుది అంతిమ యాత్రలో పాల్గొన్నారు.మోటే వల్లయ్య అంతిమయాత్రలో డివిజన్ కురుమ సంఘంనాయకులు మరియు నారి అయిలయ్య, మిర్యాలగూడ సిపిఎం, సిపిఐ, నాయకులు,డివిజన్ బి ఆర్ ఎస్ యువ నాయకులు తోట రమేష్, కిషన్ నాయక్, కునుపురి మహేష్, మధు,మురళి,వీరేందర్ రవీందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో మాత్రమే మున్సిపాలిటీ అభివృద్ధి చెందటానికి మార్గం

## –2, 4,19 వ వార్డుల ప్రచారంలో మద్దినేని స్వర్ణకుమారి మల్లిబాబు యాదవ్





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

అధికార పార్టీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం నుండి అధిక నిధులు రావడం జరుగుతుందని, స్థానిక మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని, కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్ ఓటర్లను ఉద్దేశించి పిలుపునిచ్చారు. తొలిసారి జరిగే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచార పర్వం వివిధ రాజకీయపక్షాల నడుమ జోరుగా సాగు తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి మంత్రంతో ప్రచారం నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా శనివారం నాడు మద్దినేని స్వర్ణ కుమారి, మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 2,వ వార్డ్ ఏనుగు స్వరూప, 4వ వార్డు బోయిన కుమారి 19వ వార్డు మల్లాది శిరీష ల గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా 12 గ్రామాలను ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయించిన ఘనత మంత్రి,మనందరి ఆప్తుడు పొంగులేటి శ్రీనన్న వలనే సాధ్యపడిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అహంకారంతో, అవినీతితో తెలంగాణ తల్లిని అగౌరవపరిచిందని, పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి తెలంగాణ ఏర్పడక ముందు మూడు లక్షల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులుగా చూపించి నిలువు దోపిడీ చేసిందని, ఇన్నాళ్లు అభివృద్ధి చేయలేని వారు ఈరోజు వచ్చి అభివృద్ధి చేస్తామంటే నమ్మవద్దని, చేపల చెరువు వద్ద దొంగ జపం చేసిన కొంగ మాదిరిగా బిఆర్ఎస్ ప్రచారం చేస్తుందని ఈ నియోజకవర్గం లో అన్నింటికంటే ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా మంజూరయ్యాయని, ఎన్నికల అనంతరం రాజీవ్ గృహకల్ప, ప్రాంతాన్ని, గొల్లగూడెం ముత్తగూడెం బారుగూడెం గ్రామాలను శీనన్న ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఎర్రజెండా సోదరులు కూడా ఆలోచించాలని, ఏనాటికైనా మత విద్వేషాలకు మనమంతా వ్యతిరేకమేనని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుల అభ్యర్థులు ఏనుగు స్వరూప,బోయిన కుమారి, మల్లాది శిరీష, నాయకులు బోయిన సంగయ్య మల్లాది మల్లయ్య, ఏనుగు మహేష్, చేతుల నాగేశ్వరరావు, మెండే వెంకటేష్, గజ్జి సూరిబాబు, తుప్పాటి రవికుమార్ కన్నెబోయిన సీతారాములు, చీకటి శ్రీను,కళా రెడ్డి సత్యనారాయణ, రాజేష్ కిషోర్ రెడ్డి, బోయిన సాయికుమార, మోషన్ ఖాన్ వెంకటేష్ యాదవ్ ప్రతాప్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి

## –ప్రభుత్వ రైల్వే రంగాన్ని రక్షించుకునేందుకు పోరాటం ఉధృతం చేస్తాం

## – సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని, డిమాండ్ చేస్తూ ఖమ్మం రైల్వే స్టేషన్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు ఖమ్మం జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు హాజరయ్యారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో రైల్వేలను ప్రైవేటీకరణ చేస్తున్నది అన్నారు. ప్రైవేట్ రైలు కేవలం ఆదాని, అంబానీల లాంటి కార్పొరేట్ల కోసమే, వారి లాభాల కోసమే తీసుకొస్తున్నది అన్నారు.ఇప్పటికే అనేక రైల్వే స్టేషన్లను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించిందన్నారు. దీనివల్ల రైల్వే ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నది అన్నారు. రైల్వే స్టేషన్లలో పార్కింగ్ ఫీజులు విపరీతంగా పెంచేసి ప్రయాణికులను దోచుకుంటున్నది అన్నారు. నాసిరకపు క్యాంటీన్లు ఆకాశాన్ని అంటే ధరల్లో ఆహార పదార్థాలను అమ్ముతూ ప్రయాణికులను దోసుకుంటున్నదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస భద్రత లేదు అన్నారు. రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి అని అన్నారు. రైల్వే భద్రత కోసం, రైల్వే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో రైల్వే ఉద్యోగులు కార్మికులు భాగస్వాములు కావాలని కోరారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రైల్వే రంగం రక్షణ కోసం రైల్వే కార్మికులు ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపేందర్, వన్ టౌన్ కన్వీనర్ పుట్టా రవి, నాయకులు నాగులు మీరా, కూరపాటి శీను, భాస్కర్, ప్రసాదు ,నాగేశ్వరావు, పూర్ణ ,బాలాజీ ,శీను తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పిల్లల తల్లిదండ్రులకు వాళ్ళని ఆరోగ్య సంరక్షణ

## గురించి తెలియజేసిన సూపర్వైజర్.. వెంకట రమణ





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

టకారేపల్లి ఫిబ్రవరి7ఈ సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు సెక్టార్ పరిధిలోని గేటు రేలకాయలపల్లి కాలనీ అంగన్వాడి సెంటర్లో వ్యాక్సినేషన్ కి హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ... గర్భిణీలకు బాలింతలకు ఆరోగ్య లక్ష్మి భోజనం గురించి వివరించడం జరిగింది.అలాగే ఐరన్ టాబ్లెట్స్ క్యాల్షియం టాబ్లెట్స్ వేసుకునే విధానం గురించి వివరించడం వారికి తెలియజేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో బరువులు ఉన్న పిల్లలను బరువులు ఎత్తులు చూసి పల్లె దవాఖాన డాక్టర్కి చూపించి పరీక్షలు చేయించాలని వచ్చేటప్పుడు వివరించడం జరిగింది.మూడవ నెల బాలింత గృహ సందర్శన చేసి పాలు పట్టించే విధానాన్ని వెచ్చదనం కల్పించే విధానాన్ని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యం.రమణ ఏఎన్ఎం ఈ సునీత,ఈ.కళావతి ఆశా కార్యకర్త ఈ.ఈశ్వరి అంగన్వాడి టీచర్స్ జె.సుజాత పి శిరోమణి తల్లులు పిల్లలు భర్తలు తదితరులు పాల్గొనినారు.

# ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ZP CEO

## ఘనంగా శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ 31 వ వార్షికోత్సవం





ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని zp ceo దీక్ష రైనా అన్నారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల 31వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా zp ceo దీక్ష రైనా ,స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ దుస్తులు ధరించి జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమానికి ముఖ్యతిధిగా హాజరైన ఓజూ ఎవశీ దీక్ష




రైనా మాట్లాడుతూ......ఉత్తమ విద్య విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించ డానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావా లన్నారు. స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ మాట్లాడుతూ.. SSC 2024-2025 సంవత్సరంలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించామని ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమైయేలా వారి జీవితాలను తీర్చిదిద్దడ ంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో addl dcp ar కుమారస్వామి , RI కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.









# బాధితులకు భరోసా.. షాపుల పునర్నిర్మాణానికి డిప్యూటీ సీఎం హామీ

వైరా రూరల్ (సూర్య న్యూస్):-

గత ఐదేళ్ల క్రితం వైరా రింగ్ రోడ్డు సెంటర్ విస్తరణలో భాగంగా తమ ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డ చిన్న వ్యాపారులకు త్వరలోనే విముక్తి కలగనుంది. శనివారం వైరా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రింగ్ రోడ్ సెంటర్ బాధితులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే చొరవతో చేరిన ఫిర్యాదుస్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా షాపులను తొలగించడంతో, అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయని ఆయన వివరించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు భట్టి విక్రమార్క స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. తిరిగి షాపుల నిర్మాణం..బాధితుల గోడు విన్న ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు ఉంటుందని, అక్కడ తిరిగి షాపులు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏళ్ల



తరబడి పెండింగ్‌లో ఉన్న తమ సమస్య పరిష్కారానికి హామీ లభించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్. వర్తక సంఘం నాయకులు మిట్టపల్లి రాఘవరావు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు వేముల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బి ఐ టి లో"డెమోక్రటైజింగ్ ఏఐ రిసోర్సెస్" పై వర్క్ షాప్

ఖమ్మం (సూర్య బ్యూరో):

భారతదేశంలో కృత్రిమ మేధస్సు (AI) వేగంగా అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు ఏఐ సాధనాలపై అవగాహన కలిగి ఉండి వాటిని సమాజ అవసరాలకు ఉపయోగించుకోవాలని కరస్పాండెంట్ డా. ధాత్రి సూచించారు. స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన "డెమోక్రటైజింగ్ ఏఐ రిసోర్సెస్" వర్క్ షాప్ లో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కళాశాల ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా అత్యాధునిక సదుపాయాలు, డాక్టరేట్ అర్హత కలిగిన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో ఉత్తమ వేదికను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాధ్యతాయు తమైన టెక్నోక్రాట్లుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమం త్వరలో ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇండియా ఏఐ ప్రీ-సమ్మిట్ 2026 కు ముందస్తు కార్యక్రమాలలో భాగంగా ఈ వర్క్ షాప్ జరిగిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజ్ కుమార్ మాట్లాడుతూ, సాధారణ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వాలని కళాశాల ప్రోత్సహిస్తోందని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంలను క్రమం తప్పకుండా ఉపయోగించి విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న డా. ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం భారతదేశంలో ఏఐ నైపుణ్యాల్లో భారీ లోటు ఉందని పేర్కొన్నారు. స్వంత ఏఐ మోడల్స్, డేటాసెట్ల అభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా వినియోగించగల ఏఐ ఇంజినీర్ల కొరత ఎక్కువగా ఉందని తెలిపారు. అలాగే





ఏఐ అభివృద్ధికి భారీగా విద్యుత్ అవసరం, స్థిరమైన ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు కీలకమని చెప్పారు. ఏఐ డెమోక్ర టైజేషన్ అంటే దాని ప్రయోజనాలు సమాజంలోని "చివరి వ్యక్తి" వరకు చేరాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఫిబ్రవరి 2026లో న్యూఢిల్లీ లో జరుగుతున్న ఇండియా--ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 గురించి ప్రస్తావిస్తూ, గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ ఏఐ సదస్సు ఇదేనని తెలిపారు.

"ఏఐ ఫర్ ఆల్" అనే ప్రధాన థీమ్‌తో, "ఏఐను మరింత శక్తివంతంగా ఎలా చేయాలి?" అన్న దానికన్నా "ఏఐను అందరికీ ఎలా చేరువ చేయాలి?" అన్న దిశగా ప్రపంచ చర్చను మలుపు తిప్పుతున్నదని వివరించారు. కార్యక్రమం చివరలో నిర్వహిం చిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఏఐ భవిష్యత్తు, జాతీయ అభివృద్ధిలో దాని పాత్రపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ హెడ్ డా॥ యమ్. మురళీ మోహన్, పి. అశ్విని, వివిధ విభాగాల హెచ్. ఓడీలు, టి.పి.ఐ. యస్. సవిత పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 BNSS యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఫిబ్రవరి 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 9 తేది నుండి 13 వ తేదిన ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రకటించే వరకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 దీఛీూా యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పెర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా/ అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు / ఫారెస్ట్/ కేంద్ర బలగాలు హోంగార్డులు మరియు వ్రాూలకు నిషేధ అంక్షాలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ పరిధిలోఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగ ంగా సెక్షన్ 163 దీఛీూా యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు. పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. 1. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం. 2. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం. 3. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు. 4. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం. 5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# కాంగ్రెస్‌తోనే కార్పొరేషన్ అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయం సాధిస్తాం
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నా
- కాంగ్రెస్ అభ్యర్థి సత్యభామ, మాజీ కౌన్సిలర్ సుందర్ రాజు





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**

ప్రజా పాలన... ఇంటి వద్దకే సేవలను లక్ష్యంతోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నానని 56వ డివిజన్ అభ్యర్థి సత్యభామ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తన భర్త సుందర్రాజు కూడా మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిపించిన ప్రజలకు అనేక సేవలు అందించారని, తాను కూడా మాజీ కౌన్సిలర్ గా ప్రజాసేవలోని కొనసాగానని మరోసారి ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు మరింత సేవలు అందిస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాలు కాలంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిందని వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తనకు విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతోనే విజయం సాధిస్తానని భీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బోర్డులో నిలిచిన సత్యభామ, తన భర్త సుందర్ రాజ్ తొ పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలను వివరించారు. గతంలో కౌన్సిలర్లుగా తమను ప్రజలు గెలిపించారని, వారిచ్చిన ఆదరణతోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా కార్పొరేటర్గా గెలిపిస్తే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో డివిజన్లో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరింప చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల పక్షం.. కాంగ్రెస్ లక్ష్యం

- అభివృద్ధికి చిరునామా హస్తం గుర్తు
- అధికారం కోసం కాదు మీ ఇంటి బిడ్డగా వచ్చాం
- 49, 10వ డివిజన్ల కాంగ్రెస్ అభ్యర్థులు కనుకుంట్ల దంపతులు





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**

ప్రజల పక్షం... కాంగ్రెస్ లక్ష్యం..అభివృద్ధికి చిరునామా హస్తం గుర్తు అని 10 వ డివిజన్ అభ్యర్థి కనుకుంట్ల వెంకటరమణ , 49 వ డివిజన్ అభ్యర్థి కనుకుంట్ల కుమారస్వామి లు రెండు డివిజన్లలో ఇరువురు తమ గెలుపు కోసం విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి రెండు డివిజన్లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏప్రిల్ లో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు అవుతాయని, డివిజన్ లో ఇండ్లు లేని ప్రతి ఒక్కరి ఇండ్లు మంజూరు అయ్యేలా చూస్తానని, కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీనిచ్చారు. అదేవిధంగా పదో డివిజన్ లో ముస్లిం మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీనిచ్చారు. అనంతరం కనుకుంట్ల దంపతులు మాట్లాడారు. ప్రజలకు, కుల సంఘలకు, పెద్దలకు, ప్రజా సంఘాలకు, విద్యావంతులకు, మేధావులకు తమను గెలిపించడం ద్వారా ఈ రెండు డివిజన్లో అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు."అధికారం కోసం కాదు,.. మీ ఇంటి బిడ్డాగా మీ సేవ కోసం, ప్రజా సంక్షేమమే మా ధ్యేయమని ప్రజలకు మనస్సాక్షిగా హామీ ఇచ్చారు.మార్పు మన 49,వ డివిజన్ 10 వ డివిజన్ నుండే మొదలవ్వాలని అందుకు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో ఉన్న తమను గెలిపి ంచాలని ప్రార్థించారు. అలాగే అభివృద్ధి వైపు అడుగు వేద్దామని,హస్తం గుర్తుకు ఓటు వేద్దామని కోరారు.నమ్మకనికి నిలువుటేద్దాం హస్తం మాత్రమేనన్నారు. 49,వ డివిజన్,10 వ డివిజన్ సమగ్ర అభివృద్ధికి తోడుగా నిలుద్దామని పిలుపునిచారు.మన డివిజన్ - మన అభ్యర్థిలు, మన ఇంటి బిడ్డలమైన తమను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యకర్తలు ఎండి అక్బర్, చింతలచెరువు అరవింద్, దుర్గి సందీప్, గుంపుల మహేష్, చింతలచెరువు కిరణ్, మైనార్టీ నాయకులు ఎండి మున్నా, ఎండి షేర్, ఎండి నయీమ్, బి బ్రహ్మం పుల్లూరు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో ఘనంగా వీడ్కోలు వేడుక..

**-ఉన్నత స్థాయిలో నిలవాలి -ఎంఈవో జయరాజు**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 7ఊ కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో శనివారం ద్వితీయ ఇంటర్,10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు ఆల్‌ది బెస్టు తెల్పుతూ వారికి పూలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఎంఈవో దుగ్గిరాల జయరాజు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఆకాంక్షించారు.టాలెంట్ టెస్టు, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్నారని, జాతీయ స్థాయిలో ఖాన్ అకాడమీ ద్వారా అవార్డు అందుకోవటం లో స్పెషల్ ఆఫఈసర్ ఝాన్సీ సౌజన్య కషిని కొనియాడారు.అనంతరం విద్యార్థులు సాంస్కతి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య,విజయలక్ష్మి, ఝాన్సీ,కవిత,వసంత, మమత,సరిత,కఅష్ణవేణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థి చల్లా భాస్కర్

**- 55వ డివిజన్లో సిపిఐ అభ్యర్థి ప్రజల ఆదరణతోనే విజయం**



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరుగుతుంది ఎన్నికల్లో భాగంగా 55 వ డివిజన్లో సిపిఐ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన జిల్లా భాస్కర్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో దూసుకెళుతున్నారు. డివిజన్ పరిధిలోని పలు బసీల్లో పాదయాత్ర నిర్వహించడంతోపాటు, ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఏ ఇంటికి వెళ్లిన భాస్కర్ అండ్ సతీమణి మాజీ కౌన్సిలర్ శకుంతల కు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఐ అభ్యర్థి మాట్లాడుతూ తొలిసారిగా కార్పొరేషన్లకు జరుగుతున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేగాక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సూచనలు మేరకు డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా వార్డులో ఎప్పటికప్పుడు సమస్యలను మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే సాంబశివరావు దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. 55 వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే డివిజన్లోని పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. అయితే గతంలో తన సతీమణి శకుంతల ప్రజలను దీవెనలతో కౌన్సిలర్ గా గెలిచిందన్నారు. ఆ సమయంలో శకుంతల వార్డు అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. భవిష్యత్తులో డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ బత్తుల సురేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి...

**-జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి**

**-ఫిబ్రవరి 8న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాలొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు (ఫిబ్రవరి 8న) ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి అత్యవసరంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మ్యూజియంను సందర్శించిన ఐకార్ మినిస్టర్ ఆఫ్ అగ్రికల్చర్ న్యూఢిల్లీ బోర్డు మెంబర్ డా, భాస్కర్





భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్న్యూస్)– ఏజెన్సీ గిరిజనుల సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పెయింటింగ్ చిత్రాలు పర్యాటకులకు ప్రతిబింబించేలా మ్యూజియంకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ రూపకల్పన చేయడం ఎంతో అభినందనీయమని ఐ కార్ మినిస్టర్ ఆఫ్ అగ్రికల్చర్ న్యూఢిల్లీ బోర్డు మెంబర్ డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను న్యూఢిల్లీ ఐకార్ బోర్డు మెంబర్ డాక్టర్ భాస్కర్ నాయక్ తన కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుప్తంగా తిలకించారు. ఈ నేపథ్యంలోఆయన మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కొరకు తనను అబ్జర్వర్ గా న్యూఢిల్లీ నుండి పంపించడం జరిగిందని, దీనిలో భాగంగా ముందుగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు.. ఏజెన్సీ ప్రాంతశీ లో సందర్శించవలసిన ప్రదేశాలు ఎక్కడెక్కడ ఉన్నాయని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజనులకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఉందని తెలపడంతో రావడం జరిగిందని, మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల జీవన విధానాలు మరియు సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు గిరిజనుల పనిముట్లు పొందుపరిచిన కళాఖండాలు చాలా బాగున్నాయని ఐటిడిఏ పిఓ ను అభినందించారు.. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. ప్రాచీన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, వారి వారసత్వాన్ని పరిరక్షిస్తూ, గిరిజనులు ఉపయోగించిన పనిముట్లు పరికరాలు భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా మరియు వారి జీవన విధానంలోని పురాతన వస్తువులు మరియు స్మారక చిహ్నాలను సమీక్షించడం మరియు చూడడంలో మేము గొప్ప సమయాన్ని గడిపాము, మరియు వారు జీవించిన విధానాన్ని చూసి ఆశ్చర్యపోయాము. గిరిజన జీవన శైలిని పరిరక్షించి, దానిని ప్రజలందరికీ అందుబాటులో ఉంచడంలో ఐటీడీఏ పిఓ మరియు అధికారులు తీసుకున్న గొప్ప చొరవ ఇదని, వారి మనసులోని భావాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27వ డివిజన్ అభివృద్ధి "నా భాధ్యత"

### – ప్రజలకు సేవ చేయడమే నా"లక్ష్యం"

### –కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "మద్దెల సుధారాణి"



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మద్దెల సుధారాణి "హస్తం గుర్తు" పై పోటీలో నిలిచారు. శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ బేబీ శౌరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఇంటింటికి తిరిగి చేతిగుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించి, భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థులకంటే ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ సందర్భంగా 27వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్ది మద్దెల సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పెద్దల సహకారం, జిల్లా మంత్రుల అండదండలు, డివిజన్ ప్రజల ఆశీస్సులతో విజయం దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పోరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 27వ డివిజన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలైన మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్ ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, రూ.10లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని, సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నేరుగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ చేస్తున్నానన్నారు. ఈ నెల 11న జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో "హస్తం గుర్తు"పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం అందజేసిన బంజారా జేపీసీ నాయకులు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వరావుపేట పేట ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను శనివారం మండల బంజారా జేఏసీ నాయకులు మర్యాదపూర్వకం కలిశారు. ఈ సందర్భంగా వారు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి జరిగే బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అన్నపురెడ్డిపల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించే విధంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొని అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో సేవాలాల్ జయంతి జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాణావత్ భీముడు, బాణావత్ వెంకటేశ్వర్లు, భూక్యా రాంబాబు, తేజావత్ వస్త్రం, తదితరులు పాల్గొన్నారు.

## నేడే భద్రాద్రిలో గోదావరి నది హారతి కార్యక్రమం

### –వెల్లడించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...



భద్రాచలం ఆర్సీ సూర్య(మేజర్న్యూస్)– దక్షణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి పుణ్యక్షేత్రంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రంలో నదిహారతి కార్యక్రమము సాయంత్రం 5:30 నిమిషాల నుండి 6:30 గంటల వరకు జరుగుతుశీ దని భద్రాచలంలోని భక్తులు ఇతర జిల్లాల భక్తుల సైతం భారీ ఎత్తున నదిహారతి కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీర్వాదములను స్వీకరించాలని కలెక్టర్ కోరారు.

## కుటుంబ ఘర్షణలో యువకుడు మృతి.. హత్య కేసు నమోదు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వాపురం మండల పరిధిలోని చవిటిగూడెం గ్రామంలో కుటుంబ ఘర్షణలో యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన బాతిక సత్యవతి కుమారుడు విజయ్ (25), అవివాహితుడు. అతను గత కొంతకాలంగా మద్యం సేవిస్తూ ఇంటిలో మరియు చుట్టుపక్కల వారితో తరచూ గొడవలకు దిగేవాడని, అదే క్రమంలో శుక్రవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చిన విజయ్ తన తల్లిని మద్యం కోసం రూ.300 ఇవ్వాలని కోరాడు. ఆమె నిరాకరించడంతో ఆమెని కొట్టాడని,ఇద్దరి మధ్య వాగ్వాదం ప్రారంభమైంది. ఈ సమయంలో విజయ్ సోదరుడు అరుణ్ కుమార్ జోక్యం చేసుకోవడంతో ఘర్షణ మరింత ఉద్రిక్తమైంది. ఈ క్రమంలో అరుణ్ కుమార్, పక్కనే ఉన్న మంచం కోడితో విజయ్‌ను కొట్టడంతో విజయ్ కుడి కాలు, ఎడమ కంటి రెప్పపై తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన విజయ్‌ను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అక్కడ వైద్యులు పరీక్షించి విజయ్ మృతిచెందినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై శనివారం మృతుడి తల్లి సత్యవతి ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజేష్ హత్య నేరం కింద కేసు నమోదు చేశారు. అట్టి నేరంపై బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు విచారణచేపట్టారు.

## ప్రచారంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాణావత్ బీముడు, మైనార్టీ నాయకులు షేక్ సుభాని శనివారం పాల్గొన్నారు. వారు 6 వార్డు లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జూపల్లి శశికళ తో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీ దినదిన అభివృద్ధి జరుగుతుందని , నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడే ప్రజా నాయకుడు అయితేనే నూతన మున్సిపాలిటీ లో సమస్యల పరిష్కారం అవుతాయన్నారు . ప్రజలు కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గర్తుకు ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కమ్యూనిస్టుల గెలువు -అభివృద్ధికి మలుపు

- ఆత్మగౌరవాన్ని గెలిపించుకుందాం
- నిబద్ధతగా ప్రజలతో ఉండేది కమ్యూనిస్టులే
- సిపిఐ అభ్యర్థులను గెలిపించడి
- సిపిఐ జాతీయ నేత డా.కె. నారాయణ







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, సిపిఐ జాతీయ కమీషన్ చైర్మన్ డా.కె. నారాయణ తెలిపారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆయన శనివారం రామవరంలోని 6 డివిజన్లు, బర్మాక్యాంపు, వ్యాన్ బస్తీ, పాత కొత్తగూడెం ఏరియాల్లోని డివిజన్లలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి రోడ్లు, బస్తీ కార్నర్ మీటింగ్లలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎర్రజెండాలతో ఎదురేగి పెద్ద ఎత్తున హారతులు పట్టారు. సిపిఐ జిందాబాంద్, ఎర్రజెండా వర్ధిల్లాలి అంటూ నినాదలు చేయడంతో పాటు పలువురు మహిళలు విజిల్స్ వేస్కూ, డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ ప్రచారాన్ని ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ 2023వ సం.లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారానే పాల్వంచతో కలిపి కార్పోరేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఓటర్లకు గుర్తు చేశారు. మూడు దశాబ్దాలుగా ఎన్నికలు జరగని, పాల్వంచకు ఎన్నికలు జరిపించడమే కాకుండా కొత్తగూడెంను కార్పోరేషన్గా మార్చిన ఘనత సిపిఐదే అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల వేళ ఊరు పేరు, అడ్రస్ లేని గుంట నక్కలు ఓట్ల కోసం వస్తున్నాయని, అలాంటి వారి వట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ ఎన్నికలు ఆత్మగౌరవానికి, అహంకారానికి నడుమ సాగుతున్నాయని, ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికలు పూర్తయిన తర్వాత ముఖం చాటేస్తారని, కానీ నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాల్పంపులు చేసుకునే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే అన్ని విధాలా బాగుంటుందన్నారు. స్థానిక సిపిఐ నేతలే కార్పోరేషన్ ఎన్నికల్లో నిలబడ్డారని, మన వారు, మనతో నిత్యం ఉండే వారిని గెలిపించుకోవడం అంటే మనల్ని మనం గెలిపించుకున్నట్లే అన్నారు. అధికారం ఎటుంటే ఆ పార్టీ కండువాలు కప్పుకునే వారికి ప్రజల ఓట్లు అడిగే నైతిక విలువ లేదని, అధికారం లేని రోజుల్లో ఈ నాయకులుగా చెప్పుకునే వారు ఏ నాడైనా ప్రజలతో మమేకమయ్యారా అని ప్రశ్నించారు. కానీ కమ్యూనిస్టులు అధికారం ఉన్నా లేకున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల వెంట ఉంటూ వారి సమస్యల కోసం పోరాటాలు చేస్తారని గుర్తు చేశారు. ఎంఎల్గా కూనంనేని సాంబశివరావు గెలిచిన నాటి నుండి ఈ ప్రాంతాలు ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయని, ప్రజా అవసరాలు, సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు కాబట్టి ఆయా ప్రాంతాల్లో మౌళిక సదుపాయలను కల్పిస్తూ, భవిష్యత్ అవసరాలకు ప్రణాళికలు రచిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తూ నిధులు రాబడుతున్నారని తెలిపారు. నూతనంగా జరగబోయే కార్పోరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అవసరమని, తద్వారా అవినీతి రహిత పాలన ప్రజలకు అందుతుందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ, టిడిపి ప్రజా సంఘాల పోరాటం సత్ఫలితం దిశగా దూసుకుపోతుందని, ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ ఘన విజయం సాధించి ఎర్ర జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మనం వేసే ఓటు మన ప్రాంత అభివృద్ధికి ఆధారం కానుందని, ఆ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని, సిపిఐ అభ్యర్థుల ఎన్నికల గుర్తు కంకికొడవలికి ఓటు వేయడం ద్వారా అవినీతిని తావులేకుండా చేసిన వారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, నలిగంటి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, ఎస్కే ఫహీమ్, జీ వీరస్వామి, వాసిరెడ్డి మురళీ,వై ఉదయ్ భాస్కర్, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శాంతి శ్రీ, నాయకులు వాకపల్లి హరినాధ్, గోపి కృష్ణ, జహీర్, ఉల్లోజు వెంకట్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జక్కుల గట్టయ్య, కిరణ్, భవాని, నగేష్, కిలార్ ప్రసాద్ పాటు అభ్యర్థులు భూక్య శ్రీనివాస్, మునిగడవ పద్మ, కంచర్ల హిమశ్రీ, ఎర్రబెల్లి శంకర్, కనుకుంట్ల సాహితి, కూరపాటి సుధాకర్, పోలమూరి ధనలక్ష్మీ, పి ఇందిరా ప్రియదర్శిని, వడాల ఆకాంక్ష, మండ నాగలక్ష్మీ, కోలావూరి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తు ప్రచారంతో దూసుకెళుతున్న సిరిపురపు లలిత కుమారి

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రచారంతో మెరుగైన విజయ అవకాశాలు.**

**-అధికార పార్టీ అండతో 8వ డివిజన్ను అభివృద్ధి చేస్తా**

**- ఓటర్లలో చైతన్యం కలిగిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి లలిత కుమారి.**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- దాదాపుగా 25 సంవత్సరాల తర్వాత నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ పాల్వంచ లోని 8 వ డివిజన్ అభ్యర్థి సిరిపురపు లలిత కుమారి హస్తం గుర్తుకు ఓటేయాలని ప్రచారంతో దూసుకెళుతున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రచారంతో ఎనిమిదవ డివిజన్లో లలిత కుమారి విజయ అవకాశాలు మరింత మెరుగైనాయి. మంత్రి ఇచ్చిన హామీలు అధికార పార్టీ అండదండలతో డివిజన్ ను మరింతగా అభివృద్ధి చేస్తానని ఓటర్లను హస్తం గుర్తుపైన ఓటేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని లలిత కుమారి ముమ్మరంగా ప్రచారం చేస్తూ ప్రజల్లో దూసుకెళుతున్నారు. ఓటర్లు కూడా లలిత కుమారి అభ్యర్థిత్వం పట్ల అనుకూలత చూపుతూ ఉండటంతో మంచి మెజార్టీతోనే గెలుస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

## సీపీఐ అభ్యర్థి "మద్దెల హారిత" ను గెలిపించండి.

**-మాజీ ఎంపీపి దుర్గరాశి లక్ష్మి, మాజీ ఎంపిటిసి వెంకన్న**

**-27వ డివిజన్లో సీపీఐ అభ్యర్థి ఇంటింటి ప్రచారం**





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం కార్పొరేషన్, 27వ డివిజన్లో సీపీఐ అద్వర్యంలో తెలుగుదేశం మద్దతు తో సీపీఐ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మద్దెల హరిత విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్కు ఇన్చార్జ్గా ఉన్న మాజీ ఎంపీపి దుర్గరాశి లక్మి, మాజీ ఎంపిటిసి దుర్గరాశి వెంకన్న మద్దతుతో ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ అభ్యర్థి మద్దెల హరిత ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మహిళలు, యువత, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, కంకి--కొడవలి గుర్తుకే మన ఓటు అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెల హరిత మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ 27 వ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే సీపీఐ పార్టీ అభ్యర్థి ఐన తనను గెలిపించాలని, అవకాశం ఇస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేసారు.సీపీఐ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థుల కంటే ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## నర్సాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**-అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్ సంగం లక్ష్మి కుమారి**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలోని పలు వీధులకు మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం గ్రామ సర్పంచ్ సంగం లక్ష్మి కుమారి ప్రారంభించారు. గ్రామంలోని పలు వీధుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతొ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సూచనలతొ పడమటి నర్సాపురం గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ లక్ష్మి కుమారి చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హారిక,పడమటి నర్సాపురం గ్రామ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లేళ్ల అప్పిరెడ్డి,ఉప సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్,వార్డు మెంబెర్ సుహాసిని,కాంగ్రెస్ నాయకులు సంగం చిన్న రాజు,తెల్లబోయిన నరసింహారావు,పుప్పాల శ్రీనివాసరావు,లేళ్ల ప్రవీణ్ రెడ్డి, మల్లికార్జున రావు,వెలగా తిరుపతి రావు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- అభ్యర్థులను బెదిరించడం కాంగ్రెస్ నాయకులు మానుకోవాలి
- అబద్దాలతో కాంగ్రెస్ గెలిచింది
- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఇంచార్జ్ ఆర్‌జెసి కృష్ణ





ఇల్లందు ఆర్‌సి,సూర్య(మేజర్‌న్యూస్) -ఇల్లందు గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని మాజీ శాసన సభ్యురాలు బానోతు హరిప్రియ హరి సింగ్ నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక జగదంబ సెంటర్లో నిర్వహించిన రోడ్ షోలో ఆమె మాట్లాడారు. 17,18 వార్డుల్లోని వ్యాపారస్తులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని, వారి వెనుక బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని, ధైర్యంగా నిలబడి ఎదిరించాలని అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చేతిలోకి వెళ్తే పట్టణం అధోగతి పాలవుతుందని అన్నారు. కొన్ని విషయాలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాడని ఆమె ఎద్దేవా చేశారు.అభివృద్ధి చేసే పార్టీని ప్రజలు ఎన్నుకోవాలని, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతున్నది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా చేసింది సున్నా మాత్రమేనని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందుకు రావలసిన నీటిని పాలేరు వైపు మళ్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని, తమ ప్రాంతానికి నీళు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న బయ్యారం రైతులు ప్రాజెక్టును మళ్లించడంతో కంటతడి పెట్టుకుంటున్నారని అన్నారు. నిజాయితీగల ప్రభుత్వమైతే వెంటనే సీతారామ ప్రాజెక్టు నీటిని ఇల్లందు, బయ్యారం మండలాలకు మళ్లించాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ ఇల్లందు పట్టణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి నీ చూసి ఓట్లు వేయాలని, గత వారం రోజులుగా పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని చూసి కాంగ్రెస్ జీర్ణించుకోలేక అభ్యర్థులపై వేధింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. మున్సిపాలిటీలోని 20 వార్డులను తాము గెలుస్తామని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎండి జబ్బార్, జిల్లా పార్టీ నాయకులు సిలువేరు సత్యనారాయణ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యదర్శి ఎస్ రంగనాథ్, టేకులపల్లి నాయకులు లక్కినేని సురేందర్, దల్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, నాయకులు రేణుక, ధనమ్మ, నారాయణమ్మ, కొక్కు సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ కంటే అదనపు ధరల వసూలు

- కుటుంబాలపై ఆర్థిక భారం --

-చర్యలు తీసుకోకపోతే జిల్లా స్థాయి అధికారులను కలుస్తామని హెచ్చరిక..

-ఏజెన్సీ గ్రామాల్లో బెల్ట్ షాపుల పై మహిళలలో ఆందోళన

-బెల్ట్ షాపుల అక్రమాలపై మహిళల ఆగ్రహం...



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల యజమానుల తీరుపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తూ, అందుబాటులో ఉన్న మద్యం ఎమ్మార్పీ కంటే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ దందా కారణంగా పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బెల్ట్ షాపుల ద్వారా మద్యం సులభంగా లభించడం వల్ల కుటుంబ పెద్దలు మద్యం బారిన పడుతూ, ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, ఆరోగ్య అవసరాలపై తీవ్ర ప్రభావం పడుతోందని మహిళలు వాపోతున్నారు. అదనపు ధరలు చెల్లించాల్సి రావడంతో కుటుంబ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని, ఇది మహిళల నడ్డి విరుస్తోందని వారు పేర్కొన్నారు.మద్యం మత్తులో జరుగుతున్న గొడవలు, గృహహింస సంఘటనలు పెరుగుతున్నాయని, ప్రశాంతంగా జీవించలేని పరిస్థితి నెలకొందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులు మూసివేయాలని, ఎమ్మార్పీకి మించి మద్యం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు . లేనియెడల మండలంలోని మహిళలంతా ఐక్యంగా జిల్లా స్థాయి అధికారులను కలిసి తమ గోడును వినిపిస్తామని హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలపై కఠిన నియంత్రణ తీసుకురావాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.ం

# ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్షించిన డి.ఆర్.డి.ఓ రవి



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని అఖినేపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఉపాధి హామీ పథకం అమలుపై డి.ఆర్.డి.ఏ నుండి అడిషనల్ డి.ఆర్.డి.ఓ ఎన్.రవి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో సోమవారం నాటికి 50 మంది కూలీలు పని చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రస్తుతం మండలంలో 800 మంది పని చేస్తున్నారని, గ్రామపంచాయతీకి 27 మంది వస్తున్నారని తెలిపారు. మార్చి లోపు లేబర్ బడ్జెట్ పూర్తి చేయాలని, మెటీరియల్ పనులు పూర్తి చేయాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు శుభ్రంగా ఉంచాలని, డంపింగ్ షెడ్ రోజు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని గ్రామపంచాయతీలలో నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి, విత్తనాలు నాటాలని తెలిపారు. అఖినేపల్లి గ్రామపంచాయతీ నర్సరీని ఎంపీడీఓ బి.రవీంద్రారెడ్డి, ఏ.పి.ఓ వి.సుధాకర్, సర్పంచ్ డి.నరసింహారావు, సెక్రటరీ మొహ్మద్ పాషాతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి, కార్యదర్శి, పంచాయతీ సిబ్బందిని అభినందించారు.





# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

అన్నపురెడ్డిపల్లి/ సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ రావు పిలుపునిచ్చారు. శనివారం అయన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వెంకటరత్నంతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు సంఘాల యూనియన్ సభ్యులతో మాట్లాడి సమ్మె జయప్రదం చేయుటకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు , విద్యుత్ సవర్ణ చట్టం 2025, విపిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లులాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం ఎత్తివేయాలని చూస్తుందని, అది సాధ్యం కాకపోవడంతో దొడ్డిదారిన బలహీనపరిచేందుకు కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని, ఫలితంగా గ్రామీణ ఉపాధి చట్టానికి మోడీ ప్రభుత్వం ఉరివేస్తుందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకొని విలువైన చట్టాలను రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడేలా చట్టాలను తీసుకు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాల నిరసనగా సార్వత్రిక సమ్మె చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం ఈ వెంకటేశ్వరరావు, రాంబాబు, సులోచన, బుచ్చమ్మ, ఉపాధి హామీ కూలీలు, ఆటో యూనియన్ సభ్యులు, సిఐటియు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బల్లెం బిక్షం కుటుంబానికి ఆర్థిక సాయం.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలో గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త, గ్రామ శాఖ అధ్యక్షుడు బల్లెం బిక్షం కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు , ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం శనివారం అందజేసినట్లు తెలిపారు.దశదిశా కర్మల నిర్వహణకు నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచుల ఆధ్వర్యంలో రూ.10వేలు, స్థానిక సర్పంచ్, సులానగర్ లక్ష్మా నాయక్ రూ.10వేలు, సులానగర్ యూత్ తరపున కేలోత్ కుమార్ రూ. 8వేలు ఆర్థిక సహాయం చేశారు. మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ లు బోడా బాలు నాయక్, లక్ష్మా నాయక్, బానోతు నరేష్, సర్పంచ్ రామ, మాజీ ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ, కేలోత్ కుమార్, మూడు రాజ్ కుమార్, ఉండేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు ఉత్పత్తిలో నాణ్యతే సింగరేణి లక్ష్యం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి వ్యాప్తంగా బొగ్గు పరిమాణం కన్నా, బొగ్గు ఉత్పత్తిలో నాణ్యతే సింగరేణి లక్ష్యమని,ఈడీ (కోల్ మూవ్ మెంట్ ) చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ అభిప్రాయపడ్డారు. శనివారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ ,ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య , జిఎం (మార్కెటింగ్, కొ ఆర్డినేషన్) టి. శ్రీనివాస్ , జిఎం( క్వాలిటీ) ఏ. రవి కుమార్ , కొత్తగూడెం రీజియన్ జిఎం( క్వాలిటీ) జె వెంకట రమణ , కోయగూడెం పి.ఓ ఆఫీస్ లో అన్ని గనుల ఉన్నత అధికారులు, అధికారులతో పవర్ పాయింట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ మాట్లాడుతూ,బొగ్గు మార్కెట్లో వినియోగదారులు, తమకు అవసరమైన నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగిస్తున్నారని, కనుక బొగ్గు పరిణామం కన్న, బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు ప్రతి అధికారి, ఉద్యోగి గట్టి చర్యలు తీసుకోవాలని, ఈ విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే, సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పాలసీ విధానం ద్వారా, గతంలో బొగ్గు గనుల తవ్వకం కేవలం ప్రభుత్వ సంస్థలైన కోల్ ఇండియా ఎస్ సిసిఎల్ పరిధిలో ఉండేదని, కేంద్ర ప్రభుత్వం 2020 నుండి ప్రైవేటు సంస్థలకు కూడా ,బొగ్గు గనులను వేలం వేయడం ప్రారంభించిందన్నారు. ప్రైవేటు సంస్థలు అధునాతన సాంకేతికతను ఉపయోగించి ,తక్కువ ఖర్చుతో బొగ్గును వెలికితీస్తున్నాయి. ప్రైవేటు కంపెనీలు తాము తీసిన బొగ్గును ఎవరికైనా, ఏ ధరకైనా అమ్ముకునే వెసులుబాటు ఉందన్నారు. ఇది సింగరేణికి నేరుగా మార్కెట్ పోటీని తెచ్చిపెట్టిందన్నారు. సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, కోల్ ఇండియాలోని ఇతర అనుబంధ సంస్థలతో పోలిస్తే, గణనీయంగా ఎక్కువగా ఉందన్నారు. సింగరేణిలో ఒక టన్ను బొగ్గు ఉత్పత్తికి సగటున రూ. 3,400 నుండి రూ.4,000 వరకు ఖర్చవుతుండగా, వినియోగదారులకు నాణ్యతను బట్టి గ్రేడ్ సగటున రూ.4,800 పై చిలుకు ధరకు విక్రయిస్తున్నారన్నారు. మరోవైపు, కోల్ ఇండియాలో బొగ్గు నిల్వలు భూమికి తక్కువ లోతులో ఉండటం, ఓపెన్ కాస్ట్ గనులు ఎక్కువగా ఉండటం వల్ల, వారు టన్ను బొగ్గును సుమారు రూ.1,600 నుండి రూ.2,500 ప్రారంభ ధరలకే (గ్రేడ్‌ను బట్టి) అందించగలుగుతున్నారన్నారు. ఈ భారీ ధరల వ్యత్యాసం కారణంగా, మార్కెట్‌లో సింగరేణి బొగ్గును కొనుగోలు చేయడానికి, వినియోగదారులు కొంత వెనుకాడాల్సి వస్తోందన్నారు. అంతర్జాతీయంగా అమెరికా, చైనా , ఐరోపా దేశాలు పర్యావరణ లక్ష్యాల కోసం బొగ్గు వాడకాన్ని తగ్గిస్తుండటంతో, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు తమ బొగ్గును భారత్ వంటి దేశాలకు, తక్కువ ధరకు విక్రయించడానికి సిద్ధపడుతున్నారన్నారు.ఈ విదేశీ బొగ్గు దిగుమతుల నుండి ,ఎదురవుతున్న పోటీని తట్టుకోవడం సింగరేణికి, ప్రస్తుతం ఒక ప్రధాన సవాలుగా మారిందన్నారు. వినియోగదారులు ,థర్మల్ పవర్ ప్లాంట్లు బొగ్గులోని జిసివిఆధారంగా ధర చెల్లిస్తారన్నారు. బొగ్గులో మట్టి, రాళ్లు కలిస్తే గ్రేడ్ పడిపోతుందన్నారు.దీనివల్ల సింగరేణికి ఆదాయం తగ్గుతుందన్నారు. నాణ్యత తగ్గితే సింగరేణికి భారీగా జరిమానాలు పడుతాయన్నారు.ఈ సందర్భంగా బొగ్గు నాణ్యతకు తీసుకోవలసిన చర్యల గురించి, పలు సూచనలు చేశారు. బొగ్గుతో పాటు వచ్చే మట్టి, రాళ్లు కలవకుండా చూడాలన్నారు. లోడింగ్ పాయింట్ల వద్ద కఠినమైన తనిఖీలు చేపట్టాలన్నారు. గ్రేడ్ పడిపోకుండా మైనింగ్ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే వినియోగదారులకు జి–13 కంటే ఎక్కువ నాణ్యతా గల బొగ్గును ,మాత్రమే సరఫరా చేసేలా చర్యలు చేపట్టలాని సూచించారు. బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు, మానవ వనరులను గరిష్ట స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, కోయగూడెం పి. ఓ. గోవిందా రావు, జెకె. ఓసీ పి. ఓ. జాకీర్ హుస్సేన్, డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డి.జి.యం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్ డీజియం (సివిల్) రవికుమార్, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల12న జరగనున్న సమ్మెలో బిఎంఎస్ పాల్గొనదు



**– బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**

**– బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్) ఈనెల 12వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వడం లేదని అలాగే ఆ సమ్మెలో పాల్గొనబోమని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి యరపతి సారంగపాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ ఉద్దేశ్యాలతో కొన్ని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునివ్వడంతో, బి ఎం ఎస్ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రం పూరీలో జరుగుతున్న బి ఎం ఎస్ 21వ త్రైవార్షిక మహాసభ సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో ఎబికే ఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్, రామగుండం–1 ఏరియా కార్యదర్శి సాయి వేణి సతీష్, ఇల్లందు ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.నాలుగు కార్మిక కోడ్‌లను బి ఎం ఎస్ సూత్రప్రాయంగా స్వాగతిస్తున్నదని, ముఖ్యంగా వేతన కోడ్, సామాజిక భద్రతా కోడ్‌లు కార్మిక హితాన్ని దృష్టిలో ఉంచుకున్న చారిత్రాత్మక సంస్కరణలని పేర్కొందని తెలిపారు. మిగిలిన రెండు కోడ్‌లలోని కొన్ని నిబంధనలపై మాత్రమే అభ్యంతరాలు ఉన్నాయని స్పష్టం చేసినట్లు వివరించారు.ఈ అంశాలపై నవంబర్ 13, 21 తేదీలలో కేంద్ర కార్మిక మంత్రితో జరిగిన సమావేశాల్లో బిఎంఎస్ తన అభిప్రాయాలను వెల్లడించగా, వాటిని పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన కార్మిక నియమావళి నోటిఫికేషన్‌లను బిఎంఎస్ స్వాగతిస్తుందని వివరించారు.కార్మిక అనుకూల విధానాలకు మద్దతు ఇస్తూనే, రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు దూరంగా ఉండాలనే తన స్పష్టమైన వైఖరితోనే ఫిబ్రవరి 12,న జరగనున్న ఏ సమ్మెలోనూ బి ఎం ఎస్ పాల్గొనదని మరోసారి ప్రకటించినట్లు తన ప్రకటనలో వెల్లడించారు.

## రామవరం లోని 15,16,17,18 డివిజన్ లలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి**

**–ఎంపీ రఘురామిరెడ్డి, ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎండి రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం కార్పొరేషన్కు తెలుసా జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకొని రామవరం ఏరియా లో ఉన్న 15,16,17,18 వ డివిజన్ లలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పర్యవేక్షణలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి వీధి, ప్రతి ఇంటిని, ప్రతి షాపులలో సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు తో పాటు అభ్యర్థులు మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పాలనలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి అంశాలను పరిష్కరించాలంటే ప్రజలతో నిత్యం మమేకమై ఉండే నాయకులే అవసరమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు, ప్రజాక్షేత్రంలో ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడే వ్యక్తిత్వం ఉన్నవారే కాంగ్రెస్ నాయకులని ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అభిప్రాయపడ్డారు. రామవరం 15,16, 17,18వ డివిజన్‌లు అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఉందని స్పష్టం చేశారు. రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అవినీతి, నిర్లక్ష్య రాజకీయాలకు చెక్ పెట్టాల్సిన సమయం వచ్చిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.అందుకే రానున్న ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.రామవరం 1516,17,18 డివిజన్ లో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, నజీర్, జానీ పాషా, కరీం పాషా, ఐఎన్టీయూసీ నాయకులు ఎండి సత్తార్ పాషా, సకినాల సమ్మయ్య, ఎండి రహీం, శ్రీకాంత్ శర్మ, చందులాల్, కాంపల్లి శ్రీనివాస్, ఎర్రబల్లి ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎర్ర జెండానే పేదలకు అండ

-తొలి మేయర్ పదవి కమ్యూనిస్ట్ లకే
-పాల్వంలో ఎమ్మెల్యే కూనంనేని విస్తృత ప్రచారం
- డివిజన్ లలో రోడ్ షో
-జనసంద్రంగా మారిన పాల్వంచ
- మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాల్వంచ డివిజన్లోని 1,2,3,4,6,7,34,35,37,43 డివిజన్లలో కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు విస్తృతంగా పర్యటించి అభ్యర్థులతో ప్రచారం చేశారు. శనివారం నాడు ఎమ్మెల్యే సాంబశివరావు ఆయా డివిజన్లోని అభ్యర్థులను ఓటర్లకు పరిచయం చేస్తూ ప్రసంగించారు. 25 ఏళ్లుగా పాల్వంచ పట్టణానికి ఎన్నికలు లేకుండా ఉన్న సందర్భంలో తాను గెలిస్తే ఎన్నికలు జరిపిస్తానని ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ను సాధించి నేడు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఓటర్లు కమ్యూనిస్టు పార్టీ విధానాలను అలాగే తాను ఇప్పటివరకు నియోజకవర్గంలో జరిపినటువంటి అభివృద్ధిని చూసి పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని పిలు పిచ్చారు. సిపిఐ కార్పొరేషన్ లోని 60 డివిజన్లో పోటీ చేస్తుందని అందులో తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యం కూడా ఉందని మూడు సీట్లు తెలుగుదేశం పార్టీకి కేటాయించడం జరిగిందన్నారు. కంకి కొడవలి గుర్తుపై పోటీ చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపల్ కార్పొరేషన్ పై ఎర్రజెండా ఎగిరే విధంగా ఓటర్లంతా ఓట్లేసి కార్పొరేషన్ అభివృద్ధికి మరింత సహకరించాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మర్రి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి వేసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పు శెట్టి రాహుల్ ఆయా డివిజన్ల కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో ఉన్నత లక్ష్యాన్ని అందుకోవచ్చు

-డాక్టర్ మంద రంజిత్
-జెఎన్టియుహెచ్ వైస్ ఛాన్స్ లర్ చేత డాక్టరేట్ అందుకున్న రంజిత్
-రంజిత్ కు డాక్టరేట్ ప్రధానం చేసిన ఛాన్స్ లర్ కిషన్ కుమార్ రెడ్డి
-గ్రామీణ ప్రాంతం నుంచి జెఎన్టియుహెచ్,జేఏసీ చైర్మన్ గా ఎదిగిన రైతు బిడ్డ




జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- జూలూరుపాడు గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబానికి చెందిన మంద రంజిత్ కుమార్ జెఎన్టియుహెచ్ నుంచి డాక్టరేట్ డిగ్రీ పట్టా అందుకున్నారు.శనివారం జరిగిన జెఎన్టియుహెచ్ 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్,ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వర్లు ల చేతుల మీదుగా ప్రధానం చేసారు.ఈ సందర్భంగా జెఎన్టీయుహెచ్, జేఏసీ చైర్మన్,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ యువత చదువుతో ఉన్నత లక్ష్యాలను అందుకోవచ్చుని,గ్రామీణ ప్రాంతంలో సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన తాను చదువుకుంటూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని జెఎన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ గా ఎదిగి నేడు అదే జెఎన్టీయుహెచ్ వైస్ ఛాన్స్ లర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు.తాను పేద విద్యార్థుల చదువుల కొరకు పాటుపడ్డానని, విద్యార్థి నాయకుడిగా ఉద్యమాలకు అండగా నిలిచానని రంజిత్ పేర్కొన్నారు.డాక్టరేట్ (పి హెచ్డీ) పట్టా స్వీకరించడం వ్యక్తిగత విజయం కాదని,ఇది వ్యవస్థపై పోరాడుతూ,చదువు ద్వారానే పైకి వచ్చిన ఒక సామాజిక ఉద్యమమని తెలిపారు.ఎలాంటి రాజకీయ అండదండలు,సిఫార్సులు లేకుండా డాక్టరేట్(పిహెచ్డి) పట్టా అందుకున్నాని రంజిత్ కుమార్ పేర్కొన్నారు.సాధారణ రైతు కుటుంబం నుంచి జెఎన్టీయుహెచ్ యూనివర్సిటీ లో చేరి గేట్ ద్వారా ఎంటెక్ అడ్మిషన్,యూజీసీ ఫెలోషిప్‌తో అదే యూనివర్సిటీలో పీహెచ్డీ ప్రవేశం పొందడం సాధారణ విషయం కాదన్నారు.దీర్ఘ పోరాటానికి వచ్చిన ఫలితంగా పేర్కొన్నారు.యూనివర్సిటీ రెక్టర్ కన్వీనర్ డా: కె విజయ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో డిజైన్ అండ్ ఎనాలిసిస్ అఫ్ ఎస్పీవీ సిస్టమ్స్ ఫర్ హైయెర్ ఎలక్ట్రికల్ ఔటపుట్ విత్ డిఫరెంట్ ఎంపీపీటీ టెక్నిక్యూస్ అనే అంశంపై పరిశోధన చేసి విజయవంతంగా డాక్టరేట్ డిగ్రీ సాధించానని రంజిత్ కుమార్ తెలిపారు.దేశ విద్యుత్ భవిష్యత్తుకు పునరుత్పాదక శక్తి విధానాలకు బలమైన మేధో శక్తికి దక్కిన గౌరవమని తెలిపారు.తాను డాక్టరేట్ పొందడం ద్వారా తన సొంత మండలంలో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తూ వారి ఉన్నత భవిష్యత్ కు సహకరిస్తానని రంజిత్ కుమార్ తెలిపారు.ఈ ప్రాంతంలో డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా నిలవడం గర్వాంగా ఉందన్నారు.మంద రంజిత్ కుమార్ డాక్టరేట్ అందుకోవడాన్ని పురస్కరించుకొని జూలూరుపాడు గ్రామ స్థానిక ప్రజలు స్వీట్లు పంచుకున్నారు.పలువురు రాజకీయ ప్రముఖులు,స్నేహితులు రంజిత్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## మూగజీవాల అక్రమ తరలింపు అడ్డుకున్న పోలీసులు

-కాలినడకన మూగజీవాల అక్రమ రవాణా..కేసు నమోదు
-అక్రమంగా తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు
- ఎస్ఐ పీవీ ఎన్ రావు
-రక్షించిన మూగజీవాలను గోశాలకు తరలింపు..



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో కాలినడకన 18 మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న ఘటనను కరకగూడెం ఎస్ఐ పీవీ ఎన్ రావు గుర్తించి అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మూగజీవాలను తరలిస్తున్నారని సమాచారం అందడంతో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. అక్రమంగా తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. అదుపులోకి తీసుకున్న 18 మూగజీవాలను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. మూగజీవాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలు మూగజీవాల అక్రమ రవాణా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి భూక్య చంద్రశేఖర్ ప్రచార జోరు.

- ఓటు మీది- బాధ్యత నాది: అంటూ వినూత్న ప్రచారం.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగుతున్న ప్రథమ ఎన్నికల్లో పాల్వంచ 3 వ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థిగా భూక్య చంద్రశేఖర్ ప్రచారం జోరందుకుంది. తనను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి కృషి చేసి అన్ని రంగాలలో అభివృద్ధికి పట్టం కడతానని అన్నారు. మూడవ డివిజన్లో భాగమైన వెంగళరావు కాలనీ, ప్రశాంత్ నగర్ తదితర ప్రాంతాల్లో బిఆర్ఎస్ ఎన్నికల గుర్తు కారును ప్రచారం చేస్తూ విస్తృతంగా వీధుల్లో పర్యటించారు. శనివారం నాడు కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓట్లేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఓటు మీది బాధ్యత నాది అంటూ గడపగడపకు తిరిగి ప్రచారం చేస్తూ తన గెలుపు అవకాశాలను భూక్య చంద్రశేఖర్ మెరుగుపరుచుకుంటున్నారు.



# ఈనెల 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

**– సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలి**
**– జేఏసీ కార్మిక సంఘాల పిలుపు**




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే నిలిపివేయాలని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్న డిమాండ్లపై ఈనెల 12వ తేదీన జరుగుతున్న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాల కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నాడు కొత్తగూడెం ఐఎన్టీయూసీ కార్యాలయంలో కె డబ్ల్యూ కృష్ణ ఫర్ అధ్యక్షతన జేఏసీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 2019 నుండి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చడానికి ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. అయినా ఆనాటి నుండి అనేక దపాలుగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెలు, పోరాటాలు చేసిన ఫలితంగా ఇప్పటిదాకా నిలువరించగలిగామని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా, మొండి వైఖరితో కార్మిక చట్టాలను నిలిపివేసి లేబర్ కోడ్ లను అమలు చేయుటకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేయడానికి పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చే విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుకు అందరికీ హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ 26,వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఉద్యోగ భద్రత కల్పించాలని,అందరికీ ఈఎస్ఐ వర్తించేటట్లుగా సీలింగ్ లో మార్పులు చేయాలని, ఓపెన్ కాస్టులలో స్థానికులకే 80% ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. డిమాండ్ల సాధనకై ఈ నెల 12వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ రీజియన్ ఇన్చార్జి కే ఆల్బర్ట్, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్, ఐఎఫ్ టి యు నాయకులు ఎన్ సంజీవ్, క్రిస్టఫర్, ఎం మల్లికార్జున్ టీజీబీకేఎస్ నాయకులు ఎస్కే హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో లా కాలేజి ఏర్పాటుకు ఎమ్మెల్యే చో రవ చూ పాలి- సోందే వీరయ్య



భద్రాచలం ఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్ )– భద్రాచలంలోలా కాలేజీ ఏర్పాటు చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరాయి.. భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ఎదుట చేపట్టిన నిరాహార దీక్ష లను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య శనివారం సందర్శించారు.. అనంతరం ఆయన మాట్లాడారు..రెండు దశాబ్దాల కాలం నుండి షెడ్యూల్ ఏరియా ఏజెన్సీలో 2000 సంవత్సరం నుండి 2003 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐటీడీఏ లకు ప్రత్యేక స్పెషల్ డిఎస్సి ద్వారా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించారని వీఆర్వో. టీచర్ పోస్ట్ అంగనవాడి. ఫారెస్ట్ డిపార్ట్. మెంట్ పోలీసు డిపార్ట్మెంట్ తదితర శాఖలలో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు అప్పటి ఉద్యమ నాయకుల స్ఫూర్తితోనే ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈనెల 26వ తేదీ నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే లా కళాశాల మంజూరు కోసం జీరో అవర్లో ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. ఏకైక లక్ష్యం ఒకటే భద్రాచలంలో ఒక న్యాయ కళాశాల మంజూరు చేస్తే ఈ ప్రాంత నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని గుర్తు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ. సున్నం సుబ్బయ్య.. ఎం హైమావతి. శిమిడి సుజాత. కే సీతారత్నం. కే రమాదేవి. ఎస్ స్వాతి. ఏ మహేశ్వరి. పూజారి జయమ్మ. పి రాధ. వి రాధ. ఎస్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి.

**– నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలి.**
**– రైల్వే ఉద్యోగస్తులు , కార్మికులు, కాంట్రాక్టు కార్మికులుసమ్మెలో పాల్గొనాలీ.**
**– రైల్వే స్టేషన్ వద్ద సిఐటియు నిరసన**
**– సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు పిలుపు.**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–దేశ వ్యాప్తంగా రైల్వే వ్యవస్థను మానిటిజేషన్ పైప్ లైన్ పేరుతో ఉద్యోగస్తులను, కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను ప్రైవేటు రంగాలకు అప్పజెప్పి ప్రయత్నం చేస్తున్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఒక తాటి మీదిగా వచ్చి పోరాటం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బీడీసీఎల్ రైల్వే స్టేషన్ కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్న బిజెపి విధానాలకు ప్రతి కార్మికుడు క్షుణ్ణంగా తెలుసుకొని కార్మికులకు నష్టదాయకంగా ఉన్న కోడ్ లను రద్దు చేయాలని అన్నారి. ఉద్యోగ భద్రత కోసం, జీతాల పెంపుదల కోసం, ఈఎస్ఐ, కనీస సౌకర్యాల అమలు కోసం, చేస్తున్న కార్మిక వర్గ పోరాటాలన్నీ నిర్వీర్యం చేస్తూ కార్మికులను బానిసలుగా చేసి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . దేశవ్యాప్తంగా నేడు రైల్వేస్టేషన్ల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం జరుగుతున్న సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ, సిఐటియు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, సిఐటియు నాయకులు విజయ్, దుర్గమ్మ, రామ్ కోటి, మంగీలాల్, సాయి ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జీఎం ఆఫీసును సందర్శించిన లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆఫీసర్ నాగ శేఖర్



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్మెంట్ కు నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన నాగ శేఖర్, లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కొత్తగూడెం ఏరియా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను పర్సనల్ డిపార్ట్మెంట్ ఏజీఎం జివి మోహన్ రావు శాలువాతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎల్ఈఓ మాట్లాడుతూ కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలకు నూతనంగా వారు ఎల్వియుగా బాధ్యతలు స్వీకరించారని అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ సందర్శించడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఎజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలోని వివిధ మైన్స్, డిపార్ట్మెంట్ వివరాలను పర్మనెంట్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం తో పాటు ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు డివైపిఎం జి. హరీష్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతిన్ హుస్సేన్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం జెండాలు కప్పుకొని కాంగ్రెస్ కు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– తెలుగు దేశం పార్టీ –సిపిఐ కి మద్దతుగా తసుకున్న నిర్ణయం నికి ప్రతి నాయుకుడు కట్టు బడి పనిచేయడం.క్రమ శిక్షణకు ప్రత్యక్ష రూపం. నేడు ప్రెస్ క్లబ్ లో జరిగిన సీనియర్ నాయుకులు హితావు పలికారు.తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో. భాగంగా సిపిఐ. టీడీపీ తరుపున తెలుగుదేశం పార్టీ నుడి ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కనుక. కార్యకర్తల సమావేశం రెండు దాపాలుగా ఏర్పాటు చేసి. అందరి అభిప్రాయం మేరకు సిపిఐ కి మద్దతుగా తీర్మానం జరిగింది. కనుక. పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అభ్యర్థులు కాని. తెలుగు దేశం పార్టీ లో ఉంటు ఎలాంటి పదవిలో లేకుండా. మేము నాయుకులు ము అనే చెప్పుకొని కాంగ్రెస్ పార్టీ లో జండా లు. మేడకు కండువా కప్పుకొని. ప్రచారం చేస్తున్నావారిమీద కేసులు పెట్టి చర్యలు తీసుకువాదం జరుగుతుంది. పార్టీని దిక్కరించి ఇతర పార్టీలలో ప్రచారాలు జరిపితే. పార్టీ నుడి సస్పెండ్ చేయడం జరుగుతుంది. అని మీడియా ముఖం గా తెలియజేసారు.

